

# కలిపురుషుడు

కవికొండల వెంకటరావు

—: o :—



రెడ్ బ్లేజర్ అప్టుడేట్ షార్టు టర్నింగ్ కోట్-కోటు టర్నింగుమీదకు లోపలనుండి వెలువడి పైబడే తెల్లటి లోచొక్కా కాలర్—దిగుచాయను డ్రాయర్సును సూచించేటంతటి పలుచటి తెల్ల గుండారు కట్టు—కాళ్ల వ్రేళ్ల దగ్గఱగా నొక్కి—పైపై నల్లిబిల్లిగా తాటాకు వెడల్పు తోలు ముక్కల అల్లిక గల పటకాయుసుల కాలిజోళ్లు—నెత్తిమీద కత్తిరింపు జుట్టు లొంగి చూచేలాగు పెట్టి పెట్టుకున్న నల్ల ఫర్ టోపీ—కుడిచేత సోల్జరు బెత్తం లాంటి మాజిక్ వాండ్. ఇదీ కలిపురుషుడు ఆనాడు వేసిన వేషం. నాడు అంటే రోజంతా కాదు. సాయంకాలం అయిదుగంటల ప్రాంతమందు.

వేషం వేసి తరలేముందు, భారతీయుడు కాబట్టి; ఎంతచెడ్డా, కలిపురుషుడు శకునంకోసం ఎదురుచూస్తూ నిలబడి పోయేడు, ఒకదారి మొగను ముందుకు అడుగు వేయకుండా.

శకునంకోసం మునుపు పూర్వకాలంలో ఏరి కోరి, ''ఎదురు రా! మా అమ్మా! మా తల్లీ!'' అని ఒక సువాసిన్ని రప్పించుకునేవాళ్లు పెద్దలు. ఇప్పుడు సువాసినిలు తమకు తామే నిమిష నిమిషానికీ ఎదురుపడుతూ వుంటారు. ఎంచేతా అంటే, ఏకాహాలు, సప్తాహాలు, హరికథలు, సన్యాసి ఉపదేశాలు, భాషాప్రచార సభలు, భావప్రకాశ సమావేశాలు, ఉత్తుత్తి పార్లమెంటరీ డిబేటులు, సత్తువియ్యని టీ పార్టీలు, అన్నీ అస్తమానం జరుగుతూ మగవానికి ఆడదీ ఆడదానికి మగవాడూ కనబడుతూ బలే శకునం బయల్దేరొచ్చిన్నట్టనిపినిస్తూ వుంటుంది.

అందులోకీ ఈ శకునాలరసే తీరుల్లో టెలిస్కోపు చూపుల్నుంచి భూతద్దపు చూపుల్దాకా ఆనే మోస్తరున్నాయి. స్త్రీ చూపు ఎంతసేపూ దూరాన్నుంచే గమనిస్తుంది ఆ వచ్చే శకునం ఏమో అని. దగ్గఱకు తీరావచ్చే తలికి ఱెప్ప వాల్చేస్తుంది, లైటుకు షేడ్ వేసినట్టు. మగాడు దూరాన్నుంచి చూస్తూ ఏదీ గమనించనట్టు పోతూవుంటాడు, లోపల గ్రహించే—దగ్గఱకు రానిచ్చి భూతద్దపు చూపులాంటి పెద్ద చూపు విసిరేస్తాడు, ఆ స్త్రీయొక్క బుగ్గమీదకో, మెడమీదకో, గడ్డంమీదకో, నుదుటిమీదకో—ఈగను వదిలినట్టు.

ఏమర్రా అంటే శుభశకునం అవునా కాదా అని గమనిస్తున్నాం అని అనేస్తారు.

కాని కలిపురుషుడు అప్పుడే వేషం వేసుకు భూలోకంలోకి దిగడంచేత ఇంకా భూమిమీది రహస్యం పూర్తిగా ఎఱుకోక—కలిపురుషుణ్ణి గుఱించి అలా అనుకోవడం ఎందుకు! అన్నీ తెలుసుండే వాడుకూడా బొందలో పడ్డాడు అని అన్నా తప్పులేదు—గ్రహించుకోలేకపోయేడు భూలోకంలో ప్రతీ శుభశకునం వెనకాతలా ఒక అపశకునంకూడా వుంటుంది అని.

తొల్త కనిపించింది మంచి శకునమే. ''కుచ్ కుచ్ హిందీ'' నేర్చిన ఆంధ్ర బాలిక. ఆరుద్ర ''కిశోరం'' లాగ కనుపించే కుంకుంబొట్టు నుదుటను పెట్టుకున్న పెళ్లైన ఎల్లాంటి పిల్లంటే అల్లాంటి పిల్ల!

"వన్, టు, త్రీ!" అని మూడు అంగలు కొల్చివేసి తత్క్షణం బెత్తం తిప్పుకుంటూ "శుభస్య శీఘ్రమ్" అని అనుకుంటూ ముందుకు సాగేడు కలిపురుషుడు. ఆ పిల్ల జబ్బా తన జబ్బా అప్ మెయిలూ డౌన్ మెయిలూ ఒకదాన్నొకటి క్రాస్ అవుతూ పార్లల్ రెయిల్సుమీద వియోగబాధ అనుభవించినట్టు అనుభవించేశాయి. కాని సెక్ను మోమెంటు! వాట్ ఎ ట్రాజెడీ!

ఆ పిల్ల వెనకాతలే "కాశీపతే! వారణాశీపతే!" అని వణుక్కుంటూ "శివమతానికి దారితియ్యేవ్!" అని అంటూచే ఓ ముసీలి శత వృద్ధురాలు! ఇక్ష్వాకుల్నాటి ముంగి రూపుది!

"నీవు వెనకాలున్నావ్! రౌండ్ హెడ్!" అని ఒక్క జబురు జబిరాడు ఆవిడ వంగిన నడుమ్మీద కలిపురుషుడు తన మాజిక్ వాండుతో—తన గారడి కర్ర ఆమె కెలాంటి రూపిస్తుందో వాడికే తెలియదు.

నిర్ఘాంత పోయి చూచేడు!

ఆ ముసిలమ్మ తత్క్షణం పదారేళ్ల బాల కుమార్తె అయి పోయింది. అక్కడే వుంది వర్ణించడంలో చిక్కు. ఏమా అంటే చూడండీ తొంభై ఏళ్లతోక్క వెనక్కి వెనక్కి మళ్లీ అన్ని స్టేజస్సూ చూచుకుంటూ పదారేళ్ల పిల్లైందా? పూతరేకు లొక్కొక్కటే తీసినట్టు—లేకపోతే—ఆటు మాడిన బొబ్బట్టటు పెనమ్మీద తిప్పిన ట్లొక్కమాటు టపీమని తొంభై ఏళ్లనుండి పదారేళ్లలోకి మారిందా అది వర్ణించడం ఎంతో ఆకలింపు వుంటేనే కాని సాధ్యంకాని పని.

నిర్ఘాంత పోయి చూచేడు! కలిపురుషుడు.

ముందు చూపున "అయ్యమ్మా! రావే!" అని మొదటి పడుచు వెనక్కి చూస్తూ "ఓసి ఇదేమిటేవ్! అయ్యమ్మా! నీకు లేత వయస్సు వచ్చింది! ఇదేమిటేవ్! అయ్యమ్మా! ఇలాంటి రైకెక్కణ్ణుంచి వచ్చిందే? ఈచీరలా వచ్చిందే! పళ్లుకూడా మొల్చాయేవ్! అయ్యమ్మా! నీకు మళ్ళీ ముప్పైరెండు పళ్ళూ ఎల్లా మొల్చాయే! ఈ జంపర్ లో బాడీస్ కూడాను! జంపర్ దిగ దీసుకో కొంచెం. బాగుం దిప్పుడు! అయ్యమ్మా! అయ్యమ్మా!" అంది ఆశ్చర్యపోతూ.

"రూపాని కేమిటిగాని మొగానికి బొట్టొంచిందా?" అంది కొత్త పడుచు. "అదే చూస్తున్నా. అది రాలేదే: ఎంచేతోగాని? తక్కినవన్నీ ఎం చక్కొవున్నాయి" అంది మనమరాలు. "అది లేనప్పుడు ముసలిరూపం వుంటేనే బాగుంటుంది నాతండ్రీ! కాశీపతే వారణాశీపతే!" అని ధ్యానించింది ముసిలమ్మ.



అప్పటికి వాళ్ళిద్దలూ మఠంలోకి చొర్చుకు పోతున్నారు. ముసిలమ్మకు అక్కడ వెంటనే నందిగాడు ప్రత్యక్షమై "నీకు కలిగిన విపరీతము మాయచే కలిగింది. పోతుందిలే" అని నొస్టను బూడిదపండు అరగదీసి

రాలేదు. ముసలమ్మ ఎప్పటి ముసలమ్మ అయి చుట్టూ చూచింది.

అయ్యమ్మకు మనమరాలు కనిపించలేదు. "ఎక్కడికి పచ్చిపోయ్యేవ్!" అని పెద్ద కేకేసింది. "ఎక్కడను చావలేదు. నీ ముఖాన్నింత కుంకం తెచ్చి అద్దామని అలా ఆంజనేయ స్వామి గుడిలో కెళ్లేను" అంది మనమరాలు. "నా ముఖాని కుంక ఒద్దు గింక ఒద్దు. పోదాం పద ఇంటికి. ఈ అవమానం చాలు. కాశీపతే వారణాశీపతే" అంటూ అనుకుంటూ ముందు పోతూవుంది ముసిలమ్మ. ఆ తిరువాత మనమరాలు నడుస్తూ వుంది.

కలి పురుషుడు ఎదురుగుండా పెద్ద మద్దుకర్రేసుకు వస్తూ ముసలి వెధవ ముండకానా! రేపు మళ్ళీ ఆపిల్లతో వెనకాలే కాశీపతే వారణాశీపతే అంటూ ఎదురొచ్చావా అంటే చూడు నీ బుఱ్ఱ పగిలిపోతుంది" అన్నాడు. "లేదు నాయనా! దాన్నొక్కర్తనే పంపుతాను. నే నుండి రక్షిస్తానా?" అంటూ చల్లగా జారింది ముసిలమ్మ.

మర్నాట్నుంచి కలి పురుషుడు "అసలైన కర్త లేని మంచి శకునం" అని అనుకునేవాడు ఆ పిల్ల నొక్కర్తినీ చూస్తూ, ఆపిల్ల రెడ్ బ్లెజర్ కోటుకంటె గ్రేటర్ బ్లెజ్ సన్నెట్టు అంటూ సంధ్యా రాగంకేసి చూసేది.


## "Remarriage of Hindu Women on Sastric Basis"

**with a foreword by**

**Dr. Hari Singh Gour, Kt., M.L.A. of Nagpur.**

**What others say :—**

**Dr. Gour in his Foreword says**"..............................I have felt greatly impressed by the cluster of authorities of the venerable scribes of old in support of the elementary right of every human being....................The author quotes a wealth of authorities in support of remarriage and divorce and this should appeal to the orthodox...........................".

**The Hindu** "......................................There used to be a small class of people to whom the texts were of some use as showing that the changes were not against the basic principle of Hinduism. It may be hoped that there are still left some representatives of this class to *Profit by Dr. Rao's book.* I greatly appreciate Dr. Rao's effort to combat orthodoxy with its own weapons and methods.............................."

**The Modern Review** "................................In this brochure Dr. Rao has made an attempt to prove that REMARRIAGE of Hindu women is enjoined by the Dharma Sastras, from which he quotes numerous passages. This is a praiseworthy attempt........................................"

**Book of 110 Pages : Glazed Paper : Costs 0-12-0, exclusive of Postage.**

## "IN THE CLUTCH OF THE DEVIL"

## A DRAMA IN FIVE ACTS

BY

**A. S. P. Iyer Esq., M. A. (Oxon.) I. C. S.,**

very fine, interesting and educating production

**122 Pages** **Costs Re. 1.**

# ORIENTAL BOOK DEPOT,

234, GOVINDAPPA NAICK STREET, G. T., MADRAS.